సాక్షి ఎఫెక్ట్

# ఇంజనీరింగ్ విద్యార్థినికి ల్యాప్‌టాప్ వితరణ

గూడూరు, న్యూస్‌లైన్ :

'భారం మోస్తూ.. భార్యను ఉన్నత చదువులు చదివిస్తూ' అన్న శీర్షికన రెండు నెలల క్రితం 'సాక్షి' పత్రికలో ప్రచురితమైన కథనానికి డ్రీమ్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మిరెడ్డి సురేంద్రరెడ్డి స్పందించారు. గూడూరు పట్టణం రాణిపేటలో ఉంటున్న దగ్గుపాటి శ్రీనివాసులు చెక్కరిక్షా లాగుతూ తన భార్య లక్ష్మీదేవిని స్థానిక నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో ట్రిపుల్‌ఈ ఇంజనీరింగ్ చదివిస్తున్నాడు. అప్పట్లోనే సాక్షిలో కథనం ప్రచురితం కావడంతో రోటరీక్లబ్ వారు స్పందించి రూ.ఐదు వేల నగదును అందజేశారు. నారాయణ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం అవసరమైన పుస్తకాలను అందజేశారు. ప్రస్తుతం డ్రీమ్ ఇండియా ఫౌండేషన్స్ వారు ఇంజనీరింగ్ చదువుతున్న లక్ష్మీదేవికి ల్యాప్‌టాప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్రరెడ్డి మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ప్రారంభించిన రెండేళ్లలో పట్టణంలో ఎందరో విద్యార్థులకు మంచి విద్యను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రొటేరియన్లు దశరథ రామిరెడ్డి, దయాకర్‌రెడ్డి, మునిగిరీష్, నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



ల్యాప్‌టాప్‌ను అందజేస్తున్న బొమ్మిరెడ్డి